# నవ్వు నాలుగు విధాల చేటు

తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ

రావణ వధానంతరం విభీషణుని పట్టాభిషిక్తుని చేసి... సుగ్రీవుని చేత అంగదునికి యువరాజ పట్టాభిషేకమహోత్సవం జరిపించి భార్యా, సోదరులతో అయోధ్యకు బయలుదేరాడు రామచంద్రుడు. తనతోపాటు అందరినీ అయోధ్యకి ఆహ్వానించాడు శ్రీరాముడు. సుగ్రీవునితో పాటు ఆంజనేయుడు, అంగదుడు, తదితర వానర సైన్యం బయలుదేరింది.

విభీషణుడు కూడా తన అనుచరులతో బయలుదేరాడు. "శ్రీరాముడు ఆగమన వార్త వినగానే అయోధ్యా నగరం స్వర్గలోకంలా అలంకరించబడింది. ఎక్కడ చూచినా...రామనామ స్మరణే"

"భరతుడు, శత్రుఘ్నునితో పాటు తన తల్లులను, కులగురువైన వశిష్ఠుల వార్ని తీసుకుని ఎదురేగి, అన్నగారి కాళ్ళకి నమస్కరించాడు. తమ్ముని లేవనెత్తి గాఢంగా హృదయానికద్దుకున్నాడు రామభద్రుడు."

అన్నగారి గాఢ పరిష్వంగంలో పులకించి పోయాడు భరతుడు. ఇంతకాలం అన్నగారి పాదుకలను సింహాసనంపై పెట్టి... రాజ్యపాలన చేశాడు... ఎపుడెపుడు అన్నగార్కి ఆ భారం అప్పచెపుదామా... అని ఆత్రంగా ఎదురుచూశాడీ పద్నాలుగు సంవత్సరాలు. ఇన్నాళ్ళకి తన కోరిక తీరింది. అతని ఆనందానికి అంతులేదు... ఆనందంతో అతని కళ్ళవెంట నీరు కారుతోంది.

ప్రేమగా తమ్ముని కన్నీరు తుడిచాడు రామచంద్రుడు.

అందరూ అయోధ్యా నగర ప్రవేశం చేశారు.

నిండుసభలో... సీతాసమేతంగా... సింహాసనాన్ని అధిష్టించాడు రామచంద్రుడు వసిష్ఠుడు వేదమంత్రాలు చదువగా.

అందరి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కైక కళ్ళు ఆనందంతో చెమరించాయి. తాను స్వార్థంతో కోరిన కోరికవల్ల... తన రాముడు ఎన్నికష్టాల పాలయ్యాడు? అందుకు తాను మానసికంగా ఎంత శిక్ష అనుభవించింది? ఇపుడు తన మనసు ఎంత ప్రశాంతంగా ఉంది! ప్రక్కనే ఉన్న కౌసల్య వంక చూసింది కైక.

కళ్ళతోనే చెల్లెలిని ఓదార్చింది కౌసల్య. పశ్చాత్తాపానికి మించిన శిక్ష వేరేలేదు.

సభలో సుగ్రీవుడు, విభీషణుడు అందరూ వారికై అమర్చిన ఉచితాసనములపై అలంకరించారు.

"ఆంజనేయుడు చేతులు ముకుళించి... అతి వినయంగా రామచంద్రుని పాదాలవద్ద కూర్చున్నాడు. ఎవరెంత చెప్పినా... ఆ స్థానం ఒదిలిరాననీ... తాను రామదాసుడననీ... ఆనంద భాష్పాలు రాలగా నొక్కి వక్కాణించిన అతని భక్తికి అందరూ ముగ్ధులైపోయారు.

భరత, శత్రుఘ్నులు వింజామరలు విసరసాగారు. కన్నుల పండువగా ఉన్న ఆ దృశ్యాన్ని చూడటానికి అయోధ్యావాసుల రెండుకళ్ళూ చాలటం లేదు.

"పట్టాభిషేక మహోత్సవం ముగిసింది. తనకి అరణ్యవాసంలో అన్నివిధాల సహాయపడి... సీత జాడ తెలపటమే కాకుండా... వారధి నిర్మించటానికి అహర్నిశలూ శ్రమపడిన వానరులందరికీ పేరుపేరునా... కృతజ్ఞతలు తెలిపాడు రాముడు."

ముకుళించిన చేతులతో అలా కూర్చున్న ఆంజనేయుని... దగ్గరగా పిలిచింది జానకి.

అడుగులో అడుగువేసుకుంటూ సీతను చేరుకున్న ఆంజనేయుని, చేరబిలచి ఆశీర్వదించింది సీత.

తన మెడలోని మంచి ముత్యాలహారాన్ని తీసి ఆంజనేయుని మెడలో వేసి... చిరంజీవిగా ఉండమని ఆశీర్వదించింది జనకరాజపుత్రి.

'ఒక్కసారి తన మెడలోని గొలుసుని చూ కున్నాడు... ఆంజనేయుడు. అతని చూపు వింత ప్రవృత్తి. అది ఎవరికీ అర్థంకాలేదు. స్వయంగా చేరబిలచి ప్రేమగా తన మెడలో హారాన్ని ఇచ్చింది... ఆహా! అతనెంత అదృ వంతుడు!

అందరి మనసులో అదే భావన.

కానీ ఆంజనేయుడు మాత్రం... సభ మ లోకి వెళ్ళి... సభామధ్య భాగంలో నిల్చుని అం వంకా చూశాడు.

అందరూ అతనినే చూస్తున్నారు.

శ్రీరాముడు మాత్రం చిద్విలాసం నవ్వాడు.

ఆంజనేయుడు ఉన్నట్లుండి వెర్రి నవ్వాడు.

అందరూ ఉలిక్కిపడ్డారు.

ఒక్కసారిగా అందరూ ఆంజనేయుని వై తిరిగారు అతిప్రేమగా. తన మెడలో వేసిన సీతా ముత్యాలహారాన్ని మెడలోంచి తీసి... అందులో ఒక్కొక్క ముత్యమూ తెంపి... పంటితో కొ రెండుముక్కలు చేసి క్రిందపడవేయసాగాడు హ మంతుడు.

అతి విలువైన ఆ హారాన్ని అలా నాశనం చేస్తు ఆంజనేయుని చూచి అందరూ తెల్లబోయార సుగ్రీవుడు వారించబోయాడు. కానీ రామ ద్రుడు కళ్ళతోనే వారించాడు వలదని.

ఉన్నట్లుండి సీత పక్కున నవ్వింది. గలగలా సెలయేరులా నవ్వింది. ఉరకలు వేసే జలపాతం నవ్వింది. తెల్లని ముత్యాలు నలువైపులా వెదజ ట్లుగా పడీపడీ నవ్వింది. సభలో ఆమె న ప్రతిధ్వనించింది. కారణం తెలియని... రాము భార్య ముఖంలోకి చూశాడు ప్రశ్నార్థకంగా.

ఏనాడూ లేనిది నిండుసభలో అత్తగార్ల మరుదులూ, తోడికోడళ్ళూ... కులగురువు కొలువై ఉన్న ఆ సభలో అలా సీత నవ్వేస అందరూ క్షణకాలం నివ్వెరపోయారు.

సకలగుణాలరాశి, వినయశీలి, మహాపతి అయిన సీత... అలా నవ్వేసరికి... ఎవరికి తమ భుజాలు తామే తడుముకోసాగారు.

1) "ఇంటిగుట్టు రామునికి చెప్పి, తోడబు వానిని చంపించటమే కాకుండా, అన్నగారి రాజ్యా ఆక్రమించుకున్నందుకు తనని చూచే సీత న దని విభీషణుడు సిగ్గుతో తలవంచుకున్నాడు."

2) "తన బలంతో తనరాజ్యాన్నే కాకుం కట్టుకున్న భార్యను కూడా ఏలుకున్న అన్నగ మాయోపాయంతో చంపించి... అన్నగారు ఏ రాజ్యంతో బాటు, ఆయన అనుభవించిన భార్య తెచ్చుకుని ఏలుకుంటున్న తనని చూచి జా





నవ్వింది అని వంచిన తలపైకెత్త లేదు సుగ్రీవుడు.''

3) ''అన్నగారి మీద అభిమానంతో కొత్త పెళ్ళికూతురని కూడా ఆలోచించకుండా, కట్టుకున్న భార్యను ఒదిలేసి కీర్తికాంక్షకోసం అన్నగారితో పధ్నాలుగేండ్లు వనవాసం చేసి, వచ్చి... తగుదునమ్మా అని ఇపుడు భార్యను ఏలుకుంటున్నానని తనని చూసే ఒదినగారు నవ్వింది అని తలక్రిందికి వంచుకున్నాడు లక్ష్మణుడు.''

4) ''తన స్వార్థం కోసం తన బిడ్డనే రాజుని చేయాలనే దురాశతో అడగరాని వరాలడిగి, భర్తను కూడా కోల్పోయి, చివరకు కొడుకుకి రాజ్యం కూడా దక్కలేదనే బాధను బయటకు కనపడనీయని తనని చూచే కోడలు నవ్వింది అని కైకేయి వంచిన తలపైకెత్తలేదు.''

5)''పేరుకి అన్నగారి పాదుకలను సింహాసనంపై ఉంచినా, రాజాధికారాలతో పధ్నాలుగు సంవత్సరాలు రాజ్యాన్ని ఏలి చివరకు రాజ్యాన్ని అన్నగారికీయటం తప్పలేదని తను బాధపడుతున్నాడనే... ఒదిన తనను చూచి నవ్వింది అని భరతుడు ముఖం ప్రక్కకు తప్పుకున్నాడు.''

6)''పెళ్ళిచేసి పంపగానే తన బరువు బాధ్యతలు దింపుకొని... కన్నకూతురు కష్టాలపాలైనా పదునాలుగు సంవత్సరాలూ తిరిగిచూడని...తాను, పట్టాభిషేక మహోత్సవానికి... తగుదునమ్మా అని వచ్చినందుకు తన కుమార్తె అలా నవ్వింది అని జనకమహారాజు అవమానంతో కుంగిపోయాడు.''

7)''నిండుసభలో నరుల మధ్య వానరులమైన తాము ఉచితాసనాలపై వారితో సమానంగా కూర్చున్నా రూపురేఖల్లో వారితో సరితూగలేమని వెక్కిరింపుగా భూపుత్రి నవ్వింది అని వానరులు సిగ్గుపడ్డారు.''

''వారివారి మనోభావాలను చదివిన రామచంద్రుడు సీత వంక మందలింపుగా చూశాడు. ఆయనకు భార్యపై రవ్వంత కోపం కూడా వచ్చింది.''

వారివారి మనసులలోని అపోహలను తొలగించటం తన కర్తవ్యంగా భావించి.........

''సీతా! ఎందుకానవ్వు... గట్టిగా మందలింపుగా అడిగాడు సభలోని వారందరూ వినేటట్లుగా.''

"భర్త ముఖంలోని భావం అర్థం అయింది సీతకి. ఆమె నెమ్మదిగా చెప్పసాగింది."

"నేను నా బిడ్డలాంటి హనుమంతునికి అతి విలువైన ముత్యాలహారాన్ని స్వయంగా వేశాను. అందులోని మమకారాన్ని దాని విలువనూ ఎరుగని ఆ అమాయకుడు దాన్ని ఎలా చిన్నాభిన్నం చేశాడో... అని అపాత్రదానం అంటే ఇదేకదా అని నవ్వు వచ్చింది. అందుకే నవ్వాను క్షమించండి! తలవంచుకుంది సీత."

నువ్వేమంటావు హనుమా! ప్రేమగా అడిగాడు రామభద్రుడు.

"రామా! నువ్వులేని ఈ ఆభరణం నాకెందుకు? అయినా అమ్మ మెడలోంచి ఇచ్చింది కదా. ఒక్కదానిలోనైనా ఉండకపోతావా? అనే ఆశతో ఇలా కొరికాను. కానీ కానీ ఇదిగో ఇది ఆఖరి పూస. ఇందులో కూడా నీవులేవు. నిరాశగా అన్నాడు ఆంజనేయుడు."

"సీతకి ఆ మాట వినగానే విపరీతమైన కోపం వచ్చింది. ఆమె ముఖం కోపంతో ఎర్రమందారమై పోయింది. కళ్ళు మంకెన పూలలా మెరిశాయి ఎర్రగా."

"జానకిని అలాచూసిన ఆంజనేయుడు గజగజలాడాడు. అమ్మా! అంటూ ఆమె దరిచేరబోయాడు."

"అక్కడే ఆగు! నా ప్రేమనే శంకిస్తున్నావే! నేనిచ్చిన ఆ దండలో నీ రామభద్రుడు లేడన్నావు కదా...మరి నీ శరీరంలో ఉన్నాడా! అది వ్యర్థం కాదా... కోపంగా అడుగుతున్న సీతని మధ్యలోనే ఆపాడు రాముడు."

"ఎంతమాట తల్లీ నువ్వు చెప్పినట్లుగా రాముడు లేని... నా ఈ శరీరం వ్యర్థం! అందుకే చూడు! రాముడు ఉన్నాడో లేదో... అంటూనే రెండుచేతుల నఖాలతో గుండెను చీల్చుకున్నాడు హనుమంతుడు. అందరూ అలా నిర్ఘాంతపోయి చూస్తుండగా."

"విడివడిన అతని గుండెలో పట్టాభిరాముడు ప్రత్యక్షమైనాడు. సీతా సమేతుడైన రామచంద్రుని అతని హృదయంలో చూసిన సీత అలాగే మౌనంగా ఉండిపోయింది."

"ఏం తల్లీ! నా రాముడు లేడా... ఆర్తిగా అడుగుతున్న ఆంజనేయుని లేచి అక్కున చేర్చుకున్నాడు రామచంద్రుడు. ఆచంద్రతారార్కం చిరంజీవిగా జీవించమని ఆశీర్వదించారు ఆ దంపతులు."

"సీత నవ్విన నవ్వుకి తాము ఊహించుకున్న అపోహలు తొలగిపోగా అందరి మనసులూ తేలిక అయ్యాయి."

అందుకే అన్నారు పెద్దలు......

నవ్వు నాలుగు విధాల చేటు... అని.

నిజమేగా మరి.

# కలియుగ అభిమన్యుడు



"పంచమవేదం"

"మహాభారతం"

మహాభారతం అనగానే గుర్తొచ్చే యువకిశోరం "అభిమన్యుడు."

తల్లి గర్భంలో వుండగానే అద్భుతమైన ధారణశక్తి వుండేదని, పిండదశలోనే "పద్మవ్యూహం" ప్రవేశాన్ని విన్నాడని పురాణకథ.

...... మన మేధావులు పురాణాల్ని విమర్శించ్చటమే పరమావధిగా, అది ఒక గొప్పతనంగా భావించి అనుక్షణం ఎవరికి తోచిన అర్థాలు వారు కల్పించుకొని, విమర్శిస్తూ పాశవికానందం పొందుతుంటారు.

అంతకుమించి అందులో వున్న మంచిని గ్రహిద్దామన్న యింగిత జ్ఞానం వుండదు.

...... తల్లి గర్భంలో వుండగానే!!!

వినటం!?

ఆలోచించటం!!??

గుర్తుంచుకోవటం!!

దారణ!!!

...... మనిషి కంఠస్వరాన్ని గుర్తించటం... వంటి పనులన్నీ సంభవమేనని నిరూపిస్తున్నాడు. ఈ మూడు సంవత్సరాల కలియుగ అభిమన్యుడు.

సంపన్న దేశం అమెరికాలోని కన్సాస్.

అందులో నివశిస్తున్నారు. ట్రినా, ట్రాయ్. అనుకూల దాంపత్యం వాళ్ళది.

"ట్రీనా" గర్భవతిగా మున్న మూడవ నెలలో, ఓ రోజు భార్యాభర్తలిద్దరూ కూడబలుక్కుని "ఓ అద్భుతమైన" ఆలోచన చేసారు.

పుట్టబోయే తమ బిడ్డకు "కడుపులోనే" విద్యాబోధన చేయాలని. ఆలోచన వచ్చిందే తడవుగా పనిలోకి దిగిపోయారు.

మొట్టమొదటగా గ్రీక్ అక్షరాలని వరుసగా ప్రతిరోజూ "ట్రీనా" వద్ద పెద్దగా చదివి వినిపించే వాడు "ట్రాయ్". తరువాత "ట్రీనా" సైతం అదే అక్షరాలను ఉచ్ఛరించేది.

"ఆల్ఫా: బీటా: గామా: డెల్టా: తీటా: అయోటా... ఇలా అవి మాత్రమే కాకుండా జర్మన్: స్పానిష్ భాషల్లో "20" వరకూ నంబర్స్ సైతం 6 నుండి 8 నెలల గర్భం వున్నపుడు వినిపించే వారు.

చుట్టుపక్కల వాళ్ళు విమర్శించినా పట్టించుకోలేదు. వాళ్ళ నమ్మకమూ; వారి మూర్ఖత్వం అనుకున్నా రంతా.

1988 సం.లో "ట్రీనా" ప్రసవించింది. ఓ మగపిల్లవాడు జన్మించాడు.

ఆ బాలుడు పుట్టిన వెంటనే తన తండ్రి "ట్రాయ్" కంఠస్వరాన్ని చక్కగా గుర్తించాడు. ట్రాయ్... ట్రీనా ఆనందానికి అవధులు లేవు. వాళ్ళు గర్వంతో పొంగిపోయారు.

ఆ బాబుకే "సౌత్‌కీనాస్ట్" అని పేరుపెట్టారు.

రెండవ సంవత్సరంలోకి ప్రవేశించిన నాటి నుండి గ్రీక్ అక్షరాలు చెప్పేవాడు. తరువాత అక్షరాలను గుర్తించాడు. ఇంగ్లీష్... స్పానిష్... జర్మన్ భాషల్లో నంబర్స్ చెప్తున్నాడు.

పుట్టక ముందుగానే శిక్షణ ఇవ్వడం వ్లల ఈ అద్భుతాన్ని సాధించామని బల్లగుద్ది మరీ చెప్తున్నారు ఆ దంపతులు.

ప్రస్తుతం తమ ఇంట్లో వున్న "1200" పుస్తకాలలో దాదాపు "800" పుస్తకాలను "కినాస్ట్" చదివేశాడట అప్పుడే. అంతేకాదు తనకు నచ్చిన పుస్తకాలు.

"ది హ్యూమన్ బాడీ"

"పీటర్ రాబిట్" అని చెప్తున్నాడు.

అతన్ని పరిశీలించి పరీక్షించి పరిశోధించిన మేధావులు అతని :ఐ: :క్యూ: మూడవగ్రేడ్‌కు ఇంచుమించు సమానంగా వుందంటున్నారు.

అతని తలిదండ్రులు ధన్యజీవులు.

"బ్రేవో! కలియుగ అభిమన్యు."

— శ్రీధర చంద్రశేఖరశాస్త్రి.